108లో ప్రసవం

● తల్లీబిడ్డా క్షేమం

కందుకూరు, జనవరి 20 : నిండు గర్భిణీ 108 వాహనంలో పండింటి బిడ్డకు జన్మనిచ్చింది. ఒరిస్సా రాష్ట్రానికి చెందిన నళినీబాయి పొట్టకూటి కోసం మండలంలోని నేదునూరుకు వచ్చి ఇటుకల బట్టిలో పని చేస్తున్నది. నిండు గర్భిణి కావడంతో పురిటినొప్పులు రాగా కుటుంబ సభ్యులు 108 వాహనానికి ఫోన్ చేశారు. వెంటనే పైలెట్ యాదయ్య 108లో ఆమెను ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో నొప్పులు తీవ్రమయ్యాయి. స్పందించిన ఈఎంటీ రాముడు ప్రసవం చేయడంతో పండంటి బిడ్డకు జన్మనిచ్చింది. తల్లీ బిడ్డా క్షేమంగా ఉన్నట్లు తెలిపారు. సకాలంలో స్పందించడంపై 108 సిబ్బందిని పలువురు అభినందించారు.

మునిపల్లె శ్రీనివాస్‌కు డాక్టరేట్

ఆర్కేపురం, జనవరి 20 : తెలంగాణ బ్రహ్మణ సేవా సంఘ సమాఖ్య గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షుడు, కుర్తాళం శ్రీ సిద్ధేశ్వరీ పీఠం సెక్రటరీ మునిపల్లె శ్రీనివాస్‌కు గౌరవ డాక్టరేట్ లభించింది. ఇండోర్‌లోని మా భువనేశ్వరి ఇంటర్నేషనల్ యూనివర్సిటీ ప్రతినిధులు శ్రీనివాస్‌కు ఇటీవల జరిగిన కార్యక్రమంలో అందజేశారు. గత రెండు దశాబ్దాలుగా తాను చేస్తున్న అన్నదాన, ఆధ్యాత్మిక సేవలతోపాటు ఉచిత వివాహ సేవలందిస్తున్నందుకు గాను యూనివర్సిటీ వారు డాక్టరేట్ అందజేసినట్లు ఆయన పేర్కొన్నారు. తనతోపాటు దేశంలోని అన్ని ప్రాంతాల్లో వివిధ రంగాల వారికి డాక్టరేట్ ఇచ్చినట్లు తెలిపారు.

నేటి నుంచి గ్రామ సభలు, వార్డు సమావేశాలు

● ప్రభుత్వ పథకాల అమలు కోసం అధికారుల కసరత్తు
● సిబ్బంది కొరతతో సభలు సజావుగా సాగేనా? అని ప్రజల అనుమానాలు

బడంగ్‌పేట, జనవరి 20 : సంక్షేమ పథకాల అమలు కోసం రాష్ట్ర ప్రభుత్వం ఈనెల 21 నుంచి 23 వరకు గ్రామ, వార్డు సభలు నిర్వహించనున్నది. మహేశ్వరం మండలంలోని వివిధ గ్రామాలు, తుక్కుగూడ, జల్‌పల్లి మున్సిపాలిటీలు, మీర్‌పేట, బడంగ్‌పేట మున్సిపల్ కార్పొరేషన్లలో సభలు నిర్వహించడానికి అధికారులు షెడ్యూల్ ఖరారు చేశారు. సభల్లో రైతుభరోసా,ఇందిరమ్మ రైతు ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లపై లబ్ధిదారులను గుర్తించనున్నారు. దరఖాస్తులపై అభ్యంతరాలు ఉంటే గ్రామ సభల్లో పరిశీలిస్తామని అధికారులు పేర్కొంటున్నారు.

మున్సిపల్ , రెవెన్యూ, సివిల్ సప్లయ్, హౌసింగ్, ఇరిగేషన్ అధికారులు గ్రామ, వార్డు సభల్లో పాల్గొనున్నారు. రేషన్ కార్డుల కోసం గతంలో చేసుకున్న దరఖాస్తులు, ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తులు పరిశీలించనున్నారు. పేర్లు నమోదు కాకపోతే కొత్తగా దరఖాస్తు చేసుకునే వెసులుబాటు కల్పిస్తున్నట్లు అధికారులు పేర్కొంటున్నారు.

సిబ్బంది కొరత

అయితే కొన్ని మున్సిపాలిటీల్లో వార్డు ఆఫీసర్లను, మరికొన్ని మున్సిపాలిటీల్లో అవుట్ సోర్సింగ్ సిబ్బంది వార్డు సభల్లో పాల్గొనాలని సర్క్యూలర్ జారీచేశారు. అన్ని గ్రామ సభలు ఒకే రోజు పెట్టడం వలన రెవెన్యూ, సివిల్ సప్లయ్, హౌసింగ్ విభాగాలలో సిబ్బంది కొరత ఉన్నది. వార్డు సభలో రెవెన్యూ, సివిల్ సప్లయ్, హౌసింగ్ సమస్యలను ప్రజలు లేవనెత్తితే ఎవరు సమాధానం చెప్తారన్న సందేహాలు వినవస్తున్నాయి. ప్రజా పాలనలో దరఖాస్తులు ఏ విధంగా తీసుకున్నారో? వార్డు సభల్లో కూడా అదేవిధంగా తీసుకుంటామని అధికారులు చెబుతున్నారు. సంబంధిత అధికారులు లేకుండా వార్డు సభలు నిర్వహిస్తే ప్రయోజనం ఏమిటన్న అభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు.

గందరగోళానికి అవకాశం

మూడు రోజుల్లో అన్ని వార్డుల్లో రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, రైతు భరోసా, రైతు ఆత్మీయ భరోసా దరఖాస్తులను పారదర్శకంగా పరిశీలిస్తారా? అని ప్రజల్లో అనుమానాలు కలుగుతున్నాయి. దాంతో వార్డు సభలను సక్సెస్ చేయడం అధికారులకు కత్తి మీద సాము లాంటిదే అని పలువురు పేర్కొంటున్నారు. వార్డు సభల్లో గందరగోళం నెలకొనడం ఖాయమన్న సంకేతాలు వస్తున్న నేపథ్యంలో అధికారులు ఏవిధంగా నిర్వహిస్తారో మరి వేచి చూడాలి.

కందుకూరు మండలంలో..

కందుకూరు : రాష్ట్ర ప్రభుత్తం అమలుచేస్తున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, నూతన రేషన్ కార్డుల మంజూరుకు సంబంధించి ఈ నెల 21 నుంచి 23 వరకు గ్రామ సభలు నిర్వహిస్తున్నట్లు కందుకూరు ఎంపీడీఓ సరిత తెలిపారు. సోమవారం తన చాంబర్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎంపీడీఓ వివరాలు వెల్లడించారు. ఈనెల 21న గూడూరు, పెద్ద మ్మతండా, దావుద్‌గూడ తండా,బేగరి కంచె, మీర్‌ఖాన్‌పేట్, రాచులూరు, గుమ్మడవెల్లి, పులిమామిడి, దన్నారం, బాచుపల్లి, బేగంపేట్, గూడూరు, కొలనుగూడ, అన్నోజిగూడ, 22న మురళీనగర్, స్లారావులపల్లి, ఆకులమైలారం, దెబ్బడగూడ, కొత్తూరు,మురళీనగర్, చిప్పలపల్లి, జబ్బార్‌గూడ, లేమూరు, జైత్వారం, బైరాగిగూడ, లేమూరు, కటకపల్లి, కొత్తూరు, 23న కందుకూరు, కొత్తగూడ సరస్వతిగూడ, అగర్‌మియగూడ, దాసర్లపల్లి, దాసర్లపల్లి తండా, నేదునూరు, తిమ్మాపూరు, మాదాపూరు గ్రామాల్లో సభలు నిర్వహించనున్నట్లు తెలిపారు.

మాట్లాడుతున్న కందుకూరు ఎంపీడీఓ సరిత

నూతన రేషన్‌కార్డులకు అర్హులంతా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ప్రజలు ఆయా గ్రామాల్లో నిర్వహించే గ్రామ సభల్లో పాల్గొనాలని సూచించారు. కలెక్టర్ ఆదేశాల మేరకు మండలాన్ని 7 క్లస్టర్లుగా విభజించినట్లు పేర్కొన్నారు. ఆయా క్లస్టర్ల ఇన్‌చార్జిలుగా తనతోపాటు, తహసీల్దారు గోపాల్, ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ జగన్‌మోహన్‌రెడ్డి, ఎంపీఓలు గీత, రవీందర్‌రెడ్డి, పంచాయతీరాజ్ ఏఈ సతీశ్‌రెడ్డి, ఈఆర్‌డబ్ల్యూ ఏఈ శారద, వ్యవసాయాధికారి లావణ్య వ్యవహరిస్తారని ఎంపీడీఓ తెలిపారు.

సమస్యలపై ఫోరంలో ఫిర్యాదు చేయాలి

● ప్రొఫెసర్ బదియుద్దీన్ అహ్మద్ ● వినియోగదారుల చట్టంపై అవగాహన

సదస్సులో మాట్లాడుతున్న ప్రొఫెసర్ బదియుద్దీన్ అహ్మద్

హయత్‌నగర్, జనవరి 20 : హయత్‌నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆవరణలో కామర్స్ అండ్ బిజినెస్ మేనేజ్‌మెంట్, వినియోగదారుల క్లబ్ ఆధ్వర్యంలో 'వినియోగదారుల హక్కులు, బాధ్యతలు' అనే అంశంపై సోమవారం అవగాహన సదస్సు నిర్వహించారు. సదస్సుకు ముఖ్యఅతిథిగా ఉర్దూ యూనివర్సిటీ డీన్ కామర్స్ బిజినెస్ మేనేజ్‌మెంట్ ప్రొఫెసర్ బదియుద్దీన్‌అహ్మద్ విచ్చేసి మాట్లాడారు. వినియోగదారులు ఎక్కడైనా మోసపోతే ఫోరంలో అభ్యర్థించి పరిష్కారాన్ని పొందవచ్చన్నారు. కళాశాల వినియోగదారుల సమన్వయకర్త డాక్టర్ సుబ్రమణ్యం వినియోగదారుల హక్కు చట్టం- 2019ను వివరించారు. సదస్సులో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సురేశ్‌బాబు, కామర్స్ విభాగాధిపతి డాక్టర్ పి.రమాదేవి, డాక్టర్ శారదాదేవి, డాక్టర్ సత్యనారాయణ, ఎన్. బాల, వి.ఇందిర, వి.శ్రీనివాస్‌రెడ్డి, బి.నరసింహా, దుర్గప్రసాద్, అవేజు, మహబూబ్, డాక్టర్ శ్రీపతినాయుడు, అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

కాలనీలను ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు కృషి

చర్లపల్లి, జనవరి 20: ఉప్పల్ నియోజకవర్గ పరిధిలోని కాలనీలను ఆదర్శ కాలనీలుగా తీర్చిదిద్దేందుకు చర్యలు చేపట్టామని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పేర్కొన్నారు. చర్లపల్లి డివిజన్ పరిధిలోని వీఎన్‌రెడ్డి నగర్ సంక్షేమ సంఘం నాయకులు సోమవారం ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డిని కలిసి పలు సమస్యలను ఆయనకు వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ పరిధిలో నెలకొన్న సమస్యలను దశలవారీగా పరిష్కరించేందుకు కృషి చేస్తున్నామని, ముఖ్యంగా పలు కాలనీల్లో నెలకొన్న డ్రైనేజీ సమస్యలను త్వరగా పూర్తిచేసి ప్రధాన రోడ్లతోపాటు అంతర్గత రహదారులను నిర్మించేందుకు చర్యలు తీసుకుంటున్నామని ఆయన తెలిపారు.

నేటి నుంచి తాళ్లగడ్డలో కుస్తీ పోటీలు

కార్వాన్, జనవరి20 : కుస్తీల వల్ల శారీరక ధారుఢ్యంతో పాటు ఆత్మ విశ్వాసం పెరుగుతుందని ప్రముఖ రెజ్లర్ అశోక్ పహిల్వాన్ అన్నారు. ఈ నెల 20వ తేదీ నుండి 23 వరకు 4 రోజుల పాటు తాళ్లగడ్డలోని రాజలింగయ్య కబడ్డీ స్టేడియంలో కుస్తీ పోటీలు నిర్వహించే కుస్తీ పోటీల కోసం సోమవారం తాళ్లగడ్డలోని రాజలింగయ్య కబడ్డీ స్టేడియంలో కుస్తీ వీరుల పేర్లు నమోదు చేశారు. ఈ క్రమంలో దాదాపు 300 మంది మల్లయోధులు తమతమ పేర్లు, బరువులు నమోదు చేసుకున్నారు.

ఈ సందర్భంగా అశోక్ పహిల్వాన్ మాట్లాడుతూ.. ఈ నెల 21 నుంచి 24వ తేదీ వరకు నాలుగు రోజుల పాటు కుస్తీ పోటీలు ఉంటాయన్నారు. కార్యక్రమంలో బాబురావు పహిల్వాన్, జ్ఞానేశ్వర్ పహిల్వాన్, సదా పహిల్వాన్, బాబు పహిల్వాన్, గోపాల్, గజేందర్ పహిల్వాన్, వెంకటేశ్, కట్టా లింగం పహిల్వాన్‌నర్సింగ్, చంద్రకాంత్ ఖలిఫా తదితరులు పాల్గొన్నారు.

కుస్తీపోటీల్లో పాల్గొనే మల్లయోధుల బరువును నమోదు చేస్తున్న నిర్వాహకులు

లయన్స్‌క్లబ్‌ల సేవలు హర్షణీయం

చర్లపల్లి, జనవరి 20: పేదల సంక్షేమమే ధ్యేయంగా లయన్స్‌క్లబ్‌లు కృషి చేయడం హర్షణీయమని ఫార్మర్, బ్యూరోక్రాట్ సివిల్ మెంటర్, సీఎస్‌బీ, ఐఏఎస్ అకాడమి అధినేత మల్లవరపు బాలలత పేర్కొన్నారు. చర్లపల్లి పారిశ్రామికవాడలోని పారిశ్రామికవేత్తల భవనంలో లయన్స్‌క్లబ్ రీజియన్ చైర్‌పర్సన్ పొచంపల్లి వెంకట రమణారావు చేసిన సేవలను కొనియాడుతూ పేదలకు కుట్టు మిషన్లను పంపిణీ చేశారు. లయన్స్ క్లబ్ ఇంజర్నేషనల్ డిస్ట్రిక్ 320హెచ్ తిలక్, రీజియన్ చైర్‌పర్సన్ మాధవి, పాల్గొన్నారు.

పేద పూజారులకు చేయూత

పూజారులకు నగదు అందజేస్తున్న ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్

గోల్నాక, జనవరి 20 : అంబర్ పేట నియోజకవర్గంలోని పలు గుడులలో ప్రతి రోజూ దూపదీప, నైవేద్యం సమర్పిస్తున్న పేద పూజారులకు గత ఆరేండ్లుగా ప్రతి నెలా ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ గౌరవ వేతనం అందజేస్తున్న విషయం తెలిసిందే.. సోమవారం గోల్నాక క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఈ నెలకు సంబంధించి 12 మంది పూజారులకు రూ. 5వేల చొప్పున మొత్తం రూ. 60 వేలు ఎమ్మెల్యే అందజేశారు. ఈ సందర్భంగా పూజారులు ఎమ్మెల్యేను ఆశీర్వదించారు.

ఎల్‌ఓసీ అందజేత..

అంబర్‌పేట డివిజన్ ఆకాశ్‌నగర్ చెందిన షబీనాబేగం కిడ్నీ సంబంధిత వ్యాధితో బాధపడుతూ ఇటీవల ఓ ప్రైవేటు దవాఖానలో శస్త్ర చికిత్స చేయించుకుంది. ఆమెకు ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ సిఫారసుతో సీఎం రిలీఫ్‌ఫండ్ నుంచి మంజూరైన రూ.2లక్షల విలువైన ఆమోద పత్రాన్ని సోమవారం గోల్నాక క్యాంపు కార్యాలయం వద్ద ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ బాధితురాలి కుటుంబ సభ్యులకు అందజేశారు. పేదలకు అండగా ఉంటానని ఎమ్మెల్యే పేర్కొన్నారు.

నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ

క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న ప్రిన్సిపాల్ సురేశ్‌బాబు తదితరులు

హయత్‌నగర్,జనవరి 20: రాష్ట్ర ప్రభుత్వ కాలేజ్ టీచర్స్ అసోసియేషన్ 2025 క్యాలెండర్‌ను సోమవారం హయత్‌నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ డాక్టర్ సురేశ్ బాబు ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. కార్యక్రమంలో రాష్ట్ర గవర్నమెంట్ కాలేజ్ టీచర్స్ అసోసియేషన్ ఎగ్జిక్యూటీవ్ కమిటీ సభ్యుడు డాక్టర్ ఆనందం దుర్గాప్రసాద్, జిల్లా అధ్యక్షుడు డాక్టర్ శ్రీపతినాయుడు, యూనిట్ ప్రెసిడెంట్ డాక్టర్ శేఖర్, సెక్రటరీ డాక్టర్ బి.నరసింహా, ట్రెజరర్ డి.మల్క, మహిళా సెక్రటరీ డాక్టర్ వెంకటలక్ష్మి, అధ్యాపకులు శ్రీనివాస్‌రెడ్డి, యాదగిరి, గంగాధర్, రమాదేవి, తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లో కనీస వసతులు కల్పించాలి

మన్సూరాబాద్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు క్రీడా సామగ్రిని అందజేస్తున్న కార్పొరేటర్ కొప్పుల నర్సింహారెడ్డి

మన్సూరాబాద్, జనవరి 20: పేద విద్యార్థులు చదువుకునే ప్రభుత్వ పాఠశాలల్లో కనీస వసతుల కల్పనకు దాతలు ముందుకు రావడం అభినందనీయమని మన్సూరాబాద్ కార్పొరేటర్ కొప్పుల నర్సింహారెడ్డి అన్నారు. మన్సూరాబాద్ చౌరస్తాలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు ఉదయ్ ఫౌండేషన్ సమకూర్చిన 500 లీటర్ల సింటెక్స్ వాటర్‌ట్యాంకు, క్యారమ్ బోర్డు, క్రికెట్ కిట్లను సోమవారం కార్పొరేటర్ చేతులమీదుగా అందజేశారు. అనంతరం కార్పొరేటర్ మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలలను ప్రభుత్వం చిన్న చూపు చూస్తున్నదన్నారు. ప్రభుత్వ పాఠశాల విద్యార్థులను ప్రోత్సహించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు.కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు కవితారెడ్డి, ఉదయ్ ఫౌండేషన్ నిర్వాహకులు ఉదయ్‌కిరణ్, నరేందర్, నాయకులు నాంపల్లి శంకరయ్య, మునగాల హరీశ్‌రెడ్డి, నాంపల్లి రామేశ్వర్, యంజాల జగన్ తదితరులు పాల్గొన్నారు.

దివ్యాంగులకు పరికరాలు పంపిణీ

దివ్యాంగులకు వీల్‌చైర్స్ అందజేస్తున్న డీసీ శైలజ, కార్పొరేటర్ జంగం శ్వేత, తదితరులు

సైదాబాద్, జనవరి 20 : జీహెచ్‌ఎంసీ సంతోష్ నగర్ సర్కిల్ యూసీడీ విభాగం ఆధ్వర్యంలో దివ్యాంగులకు, సీనియర్ సిటిజన్లకు పరికరాలను అందజేశారు. సోమవారం ఐఎస్ సదన్ డివిజన్ పరిధిలోని లక్ష్మీనగర్ కాలనీ పార్క్‌లో జరిగిన కార్యక్రమంలో సర్కిల్ డిప్యూటీ కమిషనర్ శైలజ, డీఎంహెచ్‌ఓ రత్నమాల, స్థానిక కార్పొరేటర్ జంగం శ్వేత దివ్యాంగులకు వీల్‌చైర్స్, వినికిడి పరికరాలు, ఊత కర్రలు, చేతి రిక్షాలు, వివిధ రకాల బెల్టులను, సీనియర్ సిటిజన్లకు సపోర్టింగ్ స్టిక్స్‌ను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. దివ్యాంగులు, సీనియర్ సిటిజన్ల అవసరాలకు ప్రభుత్వం పరికరాలు సరఫరా చేసినట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో జీహెచ్‌ఎంసీ ఏఎంసీ వాసీవుద్దీన్, యూసీడీ సీవో యాదయ్య, స్వప్న, సీనియర్ సిటిజన్లు ప్రసాదరావు, శేషగిరిరావు, జగదీశ్ తదితరులు పాల్గొన్నారు.

కురుమ సంఘం బాలాపూర్ మండల కమిటీ

అధ్యక్షుడు ఇక్కె సత్యనారాయణకు నియామకపత్రం అందజేస్తున్న సంఘం నాయకులు

బడంగ్‌పేట, జనవరి 20 : కురుమ సంఘం బాలాపూర్ మండల నూతన అధ్యక్షుడిగా బాలాపూర్‌కు చెందిన ఇక్కె సత్యనారాయణ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సోమవారం బాలాపూర్‌లో కురుమ సంఘం సర్వ సభ్య సమావేశం జరిగింది. ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కిష్టగోని సదానందం కురుమ, రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు సిద్దాల దశరథ కురుమ సమక్షంలో నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా ఇక్కె సత్యనారాయణ, ఉపాధ్యక్షులుగా శంకర్, మల్లేశ్, సత్యనారాయణ, శ్రీశైలం, ప్రధాన కార్యదర్శిగా మల్లికార్జున, కార్యదర్శులుగా రమేశ్, బాబురావు, శ్రీనివాస్,యాదగిరి, ప్రభాకర్, పూర్ణచందర్,కోశాధికారిగా జగదీశ్వర్, సలహాదారులు, కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు.

నేడు విద్యుత్ సరఫరా ఉండని ప్రాంతాలు

సైదాబాద్, జనవరి 20 : విద్యుత్ మరమ్మతుల కారణంగా ఆస్మాన్‌ఘడ్ సబ్‌స్టేషన్ పరిధిలో మంగళవారం పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు సబ్ డివిజన్-8 డీఈ టి. విష్ణువర్ధన్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. రాజనర్సింహానగర్ 11కేవీ ఫీడర్ పరిధిలో ఉదయం 10:30 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు, దిల్‌సుఖ్‌నగర్ 11కేవీ ఫీడర్ పరిధిలో మధ్యాహ్నం 12:30 నుంచి 3 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.

బంగారు పథక విజేత వంశీకి అభినందన

అబిడ్స్, జనవరి 20 : మెథడిస్ట్ ఇంజినీరింగ్ కళాశాలలో ఎంబీఏ విద్యార్థి వంశి ఉస్మానియా యూనివర్సిటీ ఇంటర్ కాలేజీ ఫెన్సింగ్ చాంపియన్‌షిప్‌లో విజయం సాధించి బంగారు పథకాన్ని సాధించాడు. 2023 సంవత్సరంలో కూడా గుజరాత్‌లో జరిగిన నేషనల్ గేమ్స్ ఫెన్సింగ్ చాంపియన్‌షిప్‌లో బంగారు పథకాన్ని సాధించాడు. ఈ సందర్భంగా వంశిని కళాశాల డైరెక్టర్ రాకేష్‌రెడ్డి, డాక్టర్ లక్ష్మీపతిరావు, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి. బెనకోప్, కళాశాల ఎంబీఏ హెచ్ ఓడీ డాక్టర్ సుజాత తదితరులు కళాశాలలో మొండేటి వంశిని సత్కరించి అభినందించారు. ఈ కార్యక్రమంలో స్పోర్ట్స్ కో ఆర్డినేటర్ శ్రీకాంత్ పంతంగా, షమీమిలియాస్, పీఆర్‌ఓ రేణికుంట శ్రీకాంత్ పాల్గొన్నారు.

డేకేర్ సెంటర్, శాశ్వత భవనం నిర్మించాలి

ఉప్పల్, జనవరి 20: ఆసరా కమిటీ ఆధ్వర్యంలో సోమవారం కాప్రా సర్కిల్ డిప్యూటీ కమిషనర్‌ను పలువురు ప్రతినిధులు కలిశారు. ఈమేరకు వినతిపత్రం అందజేశారు. డేకేర్ సెంటర్, శాశ్వత భవన నిర్మాణం చేపట్టేవిధంగా చూడాలని కోరారు. అధికారులు సానుకూలంగా స్పందించి, సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారని పేర్కొన్నారు. కార్యక్రమంలో కాప్రా సర్కిల్ ఆసర కమిటీ వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ నాగేశ్వర్‌రావు, సభ్యులు పాల్గొన్నారు.

సంతోష్‌నగర్‌లో పోలీసుల ఫ్లాగ్‌మార్చ్

రక్షాపురంలో ఫ్లాగ్ మార్చ్ నిర్వహిస్తున్న ఆర్‌ఏఎఫ్ బలగాలు, చాంద్రాయణగుట్ట ఏసీపీ మనోజ్‌కుమార్, పోలీసులు

సైదాబాద్, జనవరి 20 : నగర పోలీస్ కమిషనర్ సీవీ ఆనంద్ అదేశాలు, సౌత్‌ఈస్ట్ జోన్ డీసీపీ సూచనల మేరకు సోమవారం సాయంత్రం సంతోష్‌నగర్, ఐఎస్ సదన్ పోలీస్‌స్టేషన్ల పరిధిలో పోలీసుల ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. శాంతిభద్రతల పరిరక్షణలో భా గంగా క్షేత్రస్థాయిలో ప్రజలకు భరసా కల్పించడానికి ఈ ఫ్లాగ్‌మార్చ్ నిర్వహించారు. ర్యాపిడ్ యాక్షన్ ఫోర్స్‌తోపాటు సంతోష్‌నగర్ పోలీసులు, ప్రత్యేక పోలీసులతో కలిసి ఐఎస్ సదన్, సంతోష్‌నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని రక్షాపురం, జమాల్ కాలనీ, మోహిన్‌బాగ్, ఈదీ బజార్,కుమ్మర్‌వాడీ తదితర ప్రాంతాల్లో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. కార్యక్రమంలో చాంద్రాయణగుట్ట ఏసీపీ మనోజ్‌కుమార్, సంతోష్‌నగర్ ఇన్‌స్పెక్టర్ సత్యనారాయణ, ఆర్‌ఏఎఫ్ కమాండెంట్లు, ఎస్సైలు, సిబ్బంది పాల్గొన్నారు.

సంతోషనగర్ పోలీస్‌స్టేషన్ ఎదుట సిబ్బందితో ఆర్‌ఏఎఫ్ బలగాలు

'అభిలాష' కృషి ప్రశంసనీయం

ఐకాన్ అవార్డుతో సత్కరిస్తున్న మాజీ మంత్రి వి. శ్రీనివాస్‌గౌడ్

రవీంద్రభారతి, జనవరి 20 : అభిలాష హెల్పింగ్ హాండ్స్ ఆర్గనైజేషన్ చేస్తున్న కృషి ప్రశంసనీయమని, సంస్థ ప్రయత్నానికి ప్రజల నుంచి ప్రోత్సాహం, సహకారం చాలా అవసరమని వక్తలు అభిప్రాయపడ్డారు. సోమవారం రవీంద్రభారతిలోని మెయిన్‌హాల్‌లో అభిలాష హెల్పింగ్ యాడ్స్ ఆర్గనైజేషన్ పంచమ వార్షికోత్సవం, సావిత్రిబాయిపూలే 194వ జయంతిని పురస్కరించుకొని వివిధ రంగాలలో సేవలందిస్తున్న వారిని గుర్తించి సావిత్రిబాయి, జ్యోతిరావుపూలే ఐకాన్ అవార్డులతో60 మందిని సత్కరించారు. ఈ కార్యక్రమానికి వక్తలుగా విచ్చేసిన మాజీ మంత్రి వి.శ్రీనివాస్‌గౌడ్ జ్యోతి ప్రజ్వలనం చేసి సంఘ సేవకులకు అవార్డులతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వి.శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతూ.. డాక్టర్ ఎస్.సరోజ నమ్మ పేదలకు నిస్వార్థ సేవలందించడం అభినందనీయమన్నారు.

మాదిగ సామాజిక వర్గానికి ఎమ్మెల్సీ ఇవ్వాలి

సమావేశంలో మాట్లాడుతున్న మాదిగ మహా కూటమి చైర్మన్ పోకల కిరణ్‌మాదిగ, ఇతర పార్టీల నాయకులు

కాచిగూడ,జనవరి 20: రానున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో మాదిగ సామాజిక వర్గానికి అవకాశం కల్పించాలని తెలంగాణ మాదిగ మహాకూటమి చైర్మన్ పోకల కిరణ్‌మాదిగ విజ్ఞప్తి చేశారు. సోమవారం బర్కత్‌పురలోని సమాజిక భవన్ మహా కూటమి రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ముఖ్యఅతిథిగా ఆయన హాజరై మాట్లాడుతూ.. మెదక్, కరీంనగర్, ఆదిలాబాద్, నిజామాబాద్ జిల్లాల ఎమ్మెల్సీ ఎన్నికల్లో పట్టభద్రుడు, డీఎస్సీ ఉద్యోగానికి రాజీనామా చేసి, ప్రజలకు సేవా చేయడానికి తపన కలిగిన గంగాధర్‌కు అవకాశం కల్పించాలని నేషనల్ పొలిటికల్ పార్టీ ప్రంట్ చైర్మన్ నారగోని, భారతీయ ప్రజా సంఘాల జేఏసీ చైర్మన్ దయానంద్‌రావు, 57 ఉపకులాల జాతీయ అధ్యక్షుడు కళ్యాణ్ ప్రమ్ రాజ్, ఉత్తర తెలంగాణ అధ్యక్షుడు రాజు, ఇతర రాజకీయ పార్టీలు మద్దతు ప్రకటించాయి. కార్యక్రమంలో రాజ్‌పటేల్, బాలస్వామి, జనార్దన్‌బాబు, కుల, ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

రాకేశ్ జైస్వాల్‌కు సన్మానం

సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ఫిలిం సర్టిఫికేషన్ అడ్వైజరీ మెంబర్‌గా నియమితులైన జాంబాగ్ కార్పొరేటర్ రాకేశ్‌జైస్వాల్‌ను నాయకులు సన్మానించారు. హిందీనగర్‌లోని జాంబాగ్ డివిజన్ డెవలప్‌మెంట్ కార్యాలయంలో నాయకులు రఘు కాంబ్లే, ప్రవీణ్ బాబు, రామకృష్ణ, రేణుక, కాజల్, జగపతి, భారత్, నర్సింగ్, సందీప్, రవి, ముఖేశ్, క్రాంతి, రవి, పాల్గొన్నారు.

– అబిడ్స్, జనవరి 20

గణతంత్ర దినోత్సవానికి ఏర్పాట్లు చేయాలి

మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి

మేడ్చల్ కలెక్టరేట్, జనవరి 20: గణతంత్ర దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. ఈ నెల 26న నిర్వహించే గణతంత్ర దినోత్సవ ఏర్పాట్లపై సోమవారం జిల్లా అధికారులు, పోలీసు అధికారులతో కలిసి సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతు ప్రభుత్వ అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలపై సందేశ పుస్తకాన్ని రూపొందించాలని, పోలీసు బందోబస్తు పక్కాగా ఉండాలని, విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాట్లు చేయాలని సూచించారు. ఉత్తమ సేవలందించే ఉద్యోగులను గుర్తించి ఉత్తమ సేవా ప్రశాంసా పత్రాల కోసం ప్రతిపాదనలు పంపాలని అన్నారు. జిల్లా అధికారులు సమన్వయంతో గణతంత్ర దినోత్సవ వేడుకలను విజయవంతం చేయాల